



నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం | 13 ఏప్రిల్ 2025 | పేజీలు 8


టీటీడీ గో మరణాలపై భూమన చేస్తున్న

## అసత్య ప్రచారాలను నమ్మవద్దు



- టీటీడీపై దుష్ప్రచారానికి పాల్పడేవారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు
- టీటీడీ పాలక మండలి సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**

తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టకు భంగం కలిగించాలని ప్రయత్నించిన వారెవరైనా ఆ దేవ దేవుడి ఆగ్రహానికి గురికాక తప్పదని టీటీడీ పాలక మండలి సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. వృద్ధ్యాప్యం కారణంగా టీటీడీ గోశాలలో గోవుల సహజ మరణాలపై దుష్ప్రచారం చేస్తున్న వైసీపీ నాయకుల వాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. టీటీడీ గోశాలలో 100 ఆవులు చనిపోయాయన్న కరుణాకర్‌రెడ్డి మాటలు పచ్చి అబద్ధాలన్నారు. ఎక్కడో చనిపోయిన గోమాతల ఫోటోలను మార్ఫింగ్ చేసి టీటీడీ గోశాలపై దురుద్దేశాలు ఆపాదిస్తున్నారని ఆమె మండి పడ్డారు. కోటి మంది దేవతలకు సమానమైన గోమాతలపై దుష్ప్రచారం చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. టీటీడీ -మిగతా 2లో





## పేదల పక్షపాత ప్రభుత్వం..

# కూటమి ప్రభుత్వం

**దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

- ప్రతి కుటుంబం పిఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- ఈ నెలాఖరులో ఆత్మకూరులో 30 కంపెనీలతో మెగా జాబ్‌మేళా
- విద్యావంతులైన నిరుద్యోగులు జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి
- నిరుపేదలకి అండగా సీఎం రిలీఫ్ ఫండ్
- 47 మందికి రూ. 47లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ

**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :**

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వం అని...నిరుపేదలకు ఎల్లప్పుడూ తమ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి తెలిపారు. శనివారం నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి అందజేశారు. ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 47 మంది లబ్ధిదారులకి రూ.47.84 లక్షల విలువ చేసే చెక్కులను అందజేశారు. పలు రకాల వ్యాధులకు కార్పొరేట్ వైద్యశాలల్లో వైద్యం చేయించుకుని, ఎన్టీఆర్ వైద్య సేవ వర్తించని కుటుంబాలకు ఆర్థికంగా ప్రభుత్వం అండగా ఉంటుందని, నిరుపేదలకి మంచి చేయాలన్న ఉద్దేశంతోనే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకి అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో కోట్లాది రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిస్తూ బాధ్యత కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా అందిస్తున్నారని చెప్పారు. ఒక ఆత్మకూరు నియోజకవర్గంలోనే తమ ప్రభుత్వ ఈ 10 నెలల కాలంలో 183 కుటుంబాలకు 2.22 కోట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. -మిగతా 2లో

## సమస్యల పరిష్కారమే లక్ష్యం

**ఇళ్ల స్థలాల సమస్యలకు త్వరలో శాశ్వత పరిష్కారం**

**ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి**



**కావలి, మేజర్‌న్యూస్ :**

సమస్యల పరిష్కారమే 'ఇంటింటికీ ఎమ్మెల్యే' లక్ష్యమని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా 'సమస్య మీది పరిష్కారం నాది' అనే నినాదంతో చేపట్టిన 'ఇంటింటికీ ఎమ్మెల్యే' కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు శనివారం కావలి పట్టణంలోని 25 వ వార్డులో ఆయన పర్యటించారు. వార్డులోని ప్రతి వీధిలో పర్యటించిన ఆయన ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అప్పటికప్పుడు తీర్చ గల సమస్యలను తక్షణమే పరిష్కరించారు. ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న విద్యుత్ స్థంబాల మార్పునకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇల్లు లేనివాళ్ళు, పెన్షన్‌రాని వారి నుండి అర్జీలను స్వీకరించారు. ప్రతి సమస్యకు నిర్ణీత సమయంలోగా -మిగతా 2లో

శ్రీరాముని ఆదర్శాలతో

# వివక్షలు లేని సమాజం




- భారతదేశ మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు దిశా నిర్దేశం
- శ్రీరామపురంలో కొలువైన కోదండరామాలయాల సందర్శన
- శ్రీరామపురంలో మనుమడు విష్ణుబాబు దంపతులతో కలిసి సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న వెంకయ్య దంపతులు

**నెల్లూరు/వెంకటాచలం, మేజర్‌న్యూస్ :**

సమాజంలో నేటికీ అక్కడక్కడా కనిపిస్తున్న వివక్షలు, అసహనం వంటి సామాజిక రుగ్మతలకు శ్రీరాముని ఆదర్శాలే సరైన పరిష్కారమని భారతదేశ మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని వారి స్వగ్రామం చౌటపాళెం, వారి అమ్మ, అత్త గ్రామమైన శ్రీరామపురంలోని శ్రీ కోదండరామాలయాలను ఆయన సందర్శించారు. శ్రీరామపురం రామాలయంలో జరిగిన శ్రీ సీతారాములు కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో సతీమణి ఉషమ్మతో కలిసి పాల్గొన్నారు. మనుమడు విష్ణుబాబు, సాత్విక దంపతులతో పాటు కుమార్తె దీపా వెంకట్‌తో కలిసి వెంకయ్య నాయుడు దంపతులు సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించారు. రెండు గ్రామాల్లోని ప్రజలతో కాసేపు ముచ్చటించారు. మనుమడి వివాహం తర్వాత తొలిసారి నూతన దంపతులు గ్రామానికి రావడం పట్ల శ్రీరామపురం ప్రజలు ఆనందించారు. శ్రీరాముడు ఆదర్శం కావాలని, ప్రతి గ్రామంలోనూ సాయంత్రాలు రామాయణ పారాయణ జరగాలని ఆయన ఆకాంక్షించారు. రాముడిని దేవుడిగానే కాకుండా, ఆదర్శపురుషునిగా ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందాలని పేర్కొన్నారు. అవినీతి, అన్యాయం, అక్రమం, -మిగతా 2లో

# వేదగిరిపై పౌర్ణమి తిథి సందర్భంగా ఉత్సవ మూర్తులకు అభిషేకం


**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహ కొండపై వేంచేసియున్న వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానంలో శనివారం పౌర్ణమి తిథి సందర్భంగా ఉత్సవ మూర్తులకు అభిషేకం, చిన్న గరుడ సేవ గిరి ప్రదక్షిణ కార్యక్రమాలు వేద పండితుల మంత్రోచ్చారణలు, తప్పెట్లు, మంగళ వాయిద్యాల మధ్య వైభవంగా జరిగింది. ఉభయకర్త లుగా నెల్లూరు వాస్తవ్యులు జీవన్‌శేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరిం చగా, కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారి వేమూరి గోపి, ప్రధాన అర్చకులు భాస్కరా చార్యులు, అర్చకులు కృష్ణమా చార్యులు, అప్పలా చార్యులు, రాఘవా చార్యులు, మురళీధరా చార్యులు, భక్తులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



# పేదల పక్షపాత ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

*(మొదటి పేజీ తరువాయి)*

అనారోగ్యానికి గురై వైద్యం చేయిం చుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబా లకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, ఆ కుటుంబాలకు మెరుగైన ఆరోగ్యం అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా మంత్రి చెప్పారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా సాయం చేస్తున్న ముఖ్యమంత్రికి బాధితులు అందరి తరపున ఆనం రామనారాయణ రెడ్డి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు.





**పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలి : మంత్రి ఆనం**

పేదలకు ఉచితంగా లాభదాయకమైన విద్యుత్ అందించాలనే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం సూర్యఘర్ అనే బృహత్తర పథకానికి శ్రీకారం చుట్టాయని మంత్రి ఆనం అన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో నియోజకవర్గానికి 10 వేలు చొప్పున పది నియోజకవర్గాలకు ఒక లక్ష సోలార్ యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేసిం దని మంత్రి ఆనం చెప్పారు. ప్రతి ఒక్క పేద కుటుంబం ఈ సోలార్ యూనిట్లను ఏర్పాటు చేసుకుని విద్యుత్ ఆదా చేయడంతో పాటు ప్రతి నెల కొంత ఆదాయం పొందే అవకాశం ప్రభు త్వం కల్పించిందని పేర్కొన్నారు. రెండు కిలో వాట్ల సోలార్ యూనిట్ రూ. 1.20 లక్షలు ఖర్చు అవుతుండగా, ఎస్సీ, ఎస్టీలకు పూర్తి ఉచితంగా సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. బీసీలకు, ఇతరులకు కొంత సబ్సిడీతో, సున్నా వడ్డీ రుణాలు ఇప్పించి సోలార్ ప్యానల్స్ ను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి ఆనం చెప్పారు. సోలార్ విద్యుత్ కోసం దరఖాస్తు చేసుకుంటే, ఆ కంపెనీ నిర్వాహకులే వచ్చి సోలార్ యూనిట్లను బిగించి మీటర్లకు కనెక్షన్లు ఇస్తారని చెప్పారు. ప్రతినెలా ఆ కుటుంబం వాడుకున్న కరెంటు పోగా, మిగిలిన కరెంటును గ్రిడ్‌కు అనుసం ధానం చేసి ప్రభుత్వం తీసుకుంటుందని, ఈ అదనపు విద్యుత్‌కు ఒక్కో యూనిట్‌కు సుమారు రూ. 2.50 పైసలు చొప్పున లెక్కించి ప్రతి నెలా వారి ఖాతాకు ప్రభుత్వం జమ చేస్తుందని చెప్పారు. ఇది లాభదాయక విద్యుత్ పథకంగా మంత్రి పేర్కొన్నారు. విద్యుత్ వ్యవస్థలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుడుతూ, ప్రతి పేద కుటుంబం కూడా జీవితాంతం ఉచితంగా విద్యుత్తును పొందాలనేది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని మంత్రి ఆనం, అందులో భాగంగానే పీఎం సూర్య ఘర్ పథకానికి శ్రీకారం చుట్టినట్లు వివరించారు. ఈ లాభదాయక విద్యుత్ పథకాన్ని ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకునే దుకు ముందుకు రావాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపునిచ్చారు.

**నెలాఖరులో ఆత్మకూరులో మెగా జాబ్‌మేళా : మంత్రి ఆనం**

స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ నెలాఖరులో ఆత్మకూరులో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. రాష్ట్రంలో 25 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల సమ యంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ మేర కు రాష్ట్ర మానవ వనరులు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనలతో తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తుందని మంత్రి ఆనం అన్నారు. ఈ లక్ష్యంతోనే స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ నెలాఖరులో ఆత్మకూరులో నిర్వహించే మెగా జాబ్‌మేళాలో సుమారు 30 కంపెనీలు పాల్గొంటున్నాయని, ఈ మెగా జాబ్‌మేళాను విద్యావంతులైన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఆనం పిలుపునిచ్చారు. త్వరలోనే జాబ్‌మేళా తేదీ ని నిర్ణయించి ప్రకటిస్తామని, ఆత్మకూరు నియోజ కవర్గంలోని నిరుద్యోగ యువత అందరూ తమ ధ్రువీకరణ పత్రాలతో జాబ్ మేళాకు హాజరై ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలని మంత్రి ఆనం కోరారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యం

*(మొదటి పేజీ తరువాయి)*

పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. అనంతరం టీడీపీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల వద్దకే తాను వచ్చి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించడమే లక్ష్యంగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రజలు కూడా తమ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి వెంటనే తగు చర్యలు తీసుకుంటామని వివరించారు. పలు చోట్ల కొన్ని సమస్యలు తన దృష్టికి వచ్చాయని, వాటిపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. తనను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు ఈ కార్య క్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా వెంగలరావు నగర్‌లోని ఇంటి స్థలాల సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. 1978 సంవత్సరంలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వెంగలరావు ఆధ్వర్యంలో ఇక్కడ ఇళ్లపట్టాలు ఇచ్చామని, కానీ కొన్ని స్థలాలు మాత్రం మామూలుగా ఉన్న, మరికొన్ని స్థలాలు మాత్రం 22ఏలో ఉన్నాయని వివరించారు. అవగా హన లేని కొంతమంది చేసిన కార్యక్రమాల వల్లే 22ఏలో ఉన్నాయని వివ రించారు. వాటికి త్వరలోనే పరిష్కారం చూపుతామని, ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు తావులేదని తెలిపారు. పరిశుభ్రమైన పచ్చదనంతో కూడిన విధంగా కావలిని ఉంచాలని, ఎక్కడైతే డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తం గా ఉండి డ్రైనేజ్ డ్యామేజ్ అయి ఉంటాయో, సిమెంట్ రోడ్లు ఎక్కడైతే డామేజ్ అయి ఉంటాయో వాటన్నిటిని కూడా రిపేర్లు చేసి రోడ్లన్నీ కూడా బాగా ఉండేటట్లు చేయడమే లక్ష్యమన్నారు. కొత్తగా ఎక్కడైతే నూతన రోడ్లు వేయాలి, కొత్తగా ఎక్కడైతే డ్రైనేజ్‌లు వేయాలో వాటిని గుర్తించడం, వీధి దీపాలు వెలుగుతున్నాయా? లేదా వెలగని పక్షంలో వీధి దీపాలు వెలిగేలా చూడటం, ముఖ్యం వచ్చేది ఎండాకాలం కాబట్టి ప్రజలందరికీ మంచి నీరు అందేలా చూడటం, అందుకోసం ప్రతి ఇంటికీ మంచి నీటి కుళాయి ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజలతో నేరుగా మమేకం కావడానికి నాకు ఇది అవకాశమని, ప్రజల యొక్క బాధలు తెలుస్తున్నాయని, వాళ్ళ సమస్య లు తెలుస్తున్నాయని, ఎక్కడ ఏ సమస్య ఉందో వాటన్నిటిని కూడా అతి తొందరలో మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి నివేదిక ఇచ్చి వారి ద్వారా నిధులు మంజూరు చేయించి, ఈ ప్రాంతాన్ని అంతటిని కూడా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఒక్క రోజు క్యూలో 2 గంటలపాటు నిలబడి మాకు ఓటు వేసిన దానికి ఐదేళ్లు వారిని కాపు కాసుకునే కాపలా వ్యక్తులు గా, ఎమ్మెల్యేగా మా బాధ్యతలు మేము నిర్వర్తించడానికి సిద్ధంగా ఉన్నామ న్నారు. కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్, తహసీల్దార్ పి. శ్రావణ్ కుమార్, మున్సిపల్ డిఈ సాయి రాం, వివిధ శాఖల అధికారులు, టీడీపీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమ భక్త శోభాయాత్ర

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో మోటారు బైకులతో హనుమ భక్త శోభాయాత్ర ఆదివారం నిర్వహించ బడుతుందని, యాత్ర నిర్వాహకులు శనివారం తెలియజేశారు. ఈ యాత్ర ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నుండి ప్రారంభమై, కేవీఆర్ పెట్రోల్ బంకు జిల్లా కోర్టు గాంధీ బొమ్మ ఏసీ సెంటర్ ఆత్మకూరు బస్టాండ్ మీదగా స్టోన్ హౌస్పేటలోని ఆర్‌ఎస్‌ఆర్ ఎంసీ హైస్కూల్ వరకు సాగుతుందని హిందూ చైతన్య వేదిక కార్యవర్గం తెలియజేశారు. ఈ ర్యాలీలో హిందూ బంధువులందరూ, హనుమ భక్తులందరూ వారి వారి కుటుంబ సభ్యులు, మిత్రులు, బంధువు లతో కలిసి పాల్గొనాలని కోరుతూ హిందూ బంధువులందరినీ ఆహ్వానిస్తు న్నామని తెలియజేశారు. ఏసి స్టేడియంలో కాషాయ టోపీలు, బైకు కట్టుకొని ధ్వజాలు అమ్మకానికి ఉంటాయని, కావలసిన భక్తులు కొనుక్కో వచ్చని తెలియజేశారు. అదేవిధంగా ఏసీ స్టేడియంలో భక్తులకు మంచి నీటి వసతి, మజ్జిగ అందజేస్తారన్నారు. ర్యాలీ జరుగు మార్గమధ్యంలో ఎవరూ ర్యాలీలోని హనుమ విగ్రహంపై పూలు చల్లడం, ర్యాలీలో పాల్గొన్న భక్తులకు మంచినీరు, మజ్జిగ సరఫరా చేయడం లాంటివి చేయవద్దని, అలా చేయడం వలన శోభాయాత్ర మధ్యలో అంతరాయం ఏర్పడుతుం దని తెలియజేశారు. శోభయాత్రలో పాల్గొనే భక్తులు ఒకరికొకరు సమ న్వయం చేసుకుంటూ శోభాయాత్రలు సజావుగా తీసుకువెళ్లాలని హిందూ చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు కోడూరు జయరాం, నెలపాటి నాగ శ్రీనివాస్, పీజీ మహేష్, కాకు మురళిరెడ్డి, నెల్లూరు జిల్లా నాయ కులు సాయి శ్రీనివాస్, అచ్చి రామాంజనేయులు, కనగలూరి స్వామి, సొల్లుటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ గో మరణాలపై భూమన చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దు

*(మొదటి పేజీ తరువాయి)*

గోశాలలో గోవుల పరిరక్షణ, సంరక్షణ కోసం దాదాపు 260 మంది పని చేస్తుంటారని, వృద్ధాప్యం కారణంగా గోవుల సహజ మరణా లు సర్వ సాధారణ విషయమని ఇందులో భక్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గోవుల సహజ మరణాలపై అసత్య ప్రచారాలు చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించే వారిపై చట్టపర తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## శ్రీరాముని ఆదర్శాలతో వివక్షలు లేని సమాజం

*(మొదటి పేజీ తరువాయి)*

అసమానతలకు తావులేని ఆదర్శ రాజ్యంగా శ్రీరాముని పాల న గురించి మన పెద్దలు తెలియజేశారన్న ఆయన.. ప్రభుత్వాలు సైతం రామరాజ్యాన్ని ఆదర్శంగా తీసుకుని పాలన సాగిస్తే ప్రజలు సుఖశాంతుల తో వర్ధిల్లుతారని తెలియజేశారు. ప్రస్తుతం సమాజంలో అక్కడక్కడా కనిపిస్తున్న ఉద్రిక్తతలు, అత్యాచారాలు, అశాంతికి పరిష్కారం రామరాజ్య మే అని ఆయన సూచించారు. భారతీయ కుటుంబ వ్యవస్థకు ప్రతిబిం బంగా, పితృవాక పరిపాలకుడిగా, సత్యవాక పరిపాలకుడిగా, ఏకపత్నీ వ్రతుడిగా, సోదరులకు, నమ్మిన వారికి ఆప్యాయతను పంచినవాడిగా, ఆదర్శ పాలకుడిగా ఆదర్శంగా నిలిచిన శ్రీరాముడు, ఎన్ని కష్టాలు ఎదురైనా ధర్మాన్ని మాత్రమే పాటిస్తూ, ప్రతి అడుగులోనూ ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపిన పురుషోత్తముడని తెలిపారు. శ్రీరాముని ఆదర్శంగా తీసుకుని సత్ప్రవర్తన, సద్బుద్ధి, సదాచారంతో పిల్లలు, పెద్దలు వికసిత భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. దేవాలయాల నిర్వహణను గ్రామ ప్రజలు సొంతంగా చూసుకోవలసిన అవసరం ఉంద న్న ఆయన, దేవాలయాల భూములు ఆక్రమణలకు గురి కాకుండా, గ్రామస్థులే చొరవ తీసుకోవాలని సూచించారు. కౌలుదారులు సైతం మార్కెట్ ధరకు అనుగుణంగా కౌలు చెల్లించి, దేవాలయ అభివృద్ధికి సహ కరించాలని పేర్కొన్నారు. భగవంతుడి కార్యాన్ని తమదిగా ప్రతి ఒక్కరూ భావించి ముందుకు సాగాల్సిన అవసరం ఉందని, అప్పుడే దేవాలయాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగి, భవిష్యత్ తరాలకు మార్గనిర్దేశం చేస్తాయని తెలిపారు. రామాయణ, భారత, భాగవతాలు వయసు మళ్ళిన వారు చదివే పుస్తకాలనే ఓ ప్రతికూల భావన ప్రజల్లో ఉందని, ఇది ఎంత మాత్రం వాస్తవం కాదన్న ముప్పవరపు వెంకయ్యనాయుడు.. ఇవన్నీ యువతకు దిశానిర్దేశం చేయగలిగే కాలాతీత గ్రంథాలని తెలిపారు. విద్యార్థులకు పాఠ్యప్రణాళికలో భాగంగా రామాయణాన్ని బోధించాలని సూచించారు. మన గ్రంథాలను సరైన వారిద్వారా, సరైన మార్గంలో తెలు సుకోవడం అత్యంత ఆవశ్యకమన్న ఆయన, నాయకత్వ లక్షణాలు, నిర్వ హణా చాతుర్యం, సుపరిపాలన, వనరులను సరైన విధంగా వినియోగిం చుకునే సామర్థ్యం, వ్యాపార సంబంధాలను, వ్యూహాత్మక పరిచయాలను పెంపొందించుకోవడం వంటి విజయానికి అవసరమైన వృత్తి పరమైన కీలక నైపుణ్యాలను శ్రీరాముని గాథ మనకు బోధిస్తుందని తెలిపారు.

# నిందితుని కుటుంబానికి గ్రామ బహిష్కరణ




**విడవలూరు, మేజర్‌న్యూస్ :** వరకట్నం తీసుకు రావాలని నిత్యం వేధిస్తున్న భర్త అత్త మామల వేధింపులు తాళ్లలేని సుగుణ అనే మహిళ గత మూడు రోజుల క్రితం బలవణ్మరణం పాల్పడిన విషయం విధితమే. దీంట్లో నిందితుడిగా ఉన్న ఆమె భర్త హరికృష్ణతోపాటు ఆయన కుటుంబాన్ని ఊటుకూరు గ్రామం నుంచి బహిష్కరిస్తున్నట్లు గ్రామ పెద్దకాపులు తెలిపారు. ఈ మేరకు గ్రామంలో శనివారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన హరికృష్ణ అనే వ్యక్తి వివిధ బెట్టింగులకు అలవాటు పడి ఇంట్లో ఉన్న నగదును పోగొట్టుకోవడం జరిగిందన్నారు. దీంతో అతను అప్పుల పాలు కాగా ఆ మొత్తాన్ని కట్టేందుకు తన భార్య సుగుణాను అధిక కట్నం తీసుకోరావాలని నిత్యం వేధించేవాడని తెలిపారు. దీనిని భరించలేని హరికృష్ణ భార్య సుగుణ గత బుధవారంల కల్లాపు రంగును సేవించి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషయం తెలుసు కున్న గ్రామస్తులము నిందితుడు కుటుంబానికి తగిన బుద్ధి చెప్పాలన్న ఆలోచనతో ఒక కమిటీ వేసి కమిటీ నిర్ణయం మేరకు ఆ కుటుంబాన్ని గ్రామ బహిష్కరణ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అంతేకాకుండా నిందితుడు హరికృష్ణకు ఉన్నటువంటి రెండు ఎకరాల పొలం ఇల్లు తన ఇద్దరు బిడ్డల మీద రాసి ఇచ్చే విధంగా అగ్రిమెంట్ చేసుకున్నామని ఇకపై హరికృష్ణ కుటుంబ సభ్యులు గ్రామంలోకి రాకుండా బహిష్కరించామని తెలిపారు. ఈ ఘటన వల్ల గ్రామానికి చెడ్డ పేరు వచ్చిందని మత్స్యకార నియమ నిబంధనల ప్రకారం వారిని గ్రామ బహిష్కరణ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ, కాపులు పెద్దలు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల సమస్యలకు త్వరలో శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** సమస్యల పరిష్కారమే ఇంటింటికీ ఎమ్మెల్యే లక్ష్యమని కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా "సమస్య మీది పరిష్కారం నాది' అనే నినాదంతో చేపట్టిన 'ఇంటింటికీ ఎమ్మెల్యే' కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు శనివారం కావలి పట్టణంలోని 25వ వార్డులో ఆయన పర్యటించారు. వార్డులోని ప్రతి వీధిలో పర్యటించిన ఆయన ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అప్పటి కప్పుడు తీర్చగల సమస్యలను తక్షణమే పరిష్క రించారు. ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న విద్యుత్ స్థంబాల మార్పునకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇల్లు లేని వాళ్ళు, పెన్షన్ రాని వారి నుండి అర్జీలను స్వీకరించారు. ప్రతి సమస్యకు నిర్ణీత సమయం లోగా పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. అనంతరం టీడీపీ జెండా ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ.. ప్రజల వద్దకే తాను వచ్చి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించడమే లక్ష్యంగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రజలు కూడా తమ సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తే వాటి పరిష్కారానికి వెంటనే తగు చర్యలు తీసుకుంటామని వివరించారు. పలు చోట్ల కొన్ని సమస్యలు తన దృష్టికి వచ్చాయని, వాటిపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. తనను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా వెంగలరావు నగర్ లోని ఇంటి స్థలాల సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. 1978 సంవత్సరంలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వెంగల రావు ఆదర్యంలో ఇక్కడ ఇళ్లపట్టాలు ఇవ్వడం జరిగిందని, కానీ కొన్ని స్థలాలు మాత్రం మామూలుగా ఉన్న, మరికొన్ని స్థలాలు మాత్రం 22ఏ లో ఉన్నాయని వివరించారు. అవగాహన లేని కొంతమంది చేసిన కార్యక్రమాల వల్లే 22ఏ లో ఉన్నాయని వివరించారు. వాటికి త్వరలోనే పరిష్కారం చూపుతామని ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు తావులేదని తెలిపారు. పరిశుభ్రమైన పచ్చదనం తో కూడిన విధంగా కావలి ని ఉంచాలని, ఎక్కడైతే డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యవస్థంగా ఉండి డ్రైనేజ్లు డ్యామేజ్ అయి ఉంటాయో, సిమెంట్ రోడ్లు ఎక్కడైతే డామేజ్ అయి ఉంటాయో వాటన్నిటిని కూడా రిపేర్లు చేసి రోడ్లన్నీ కూడా బాగా ఉండేటట్టు చేయడమే లక్ష్యమన్నారు. కొత్తగా ఎక్కడైతే నూతన రోడ్లు వేయాలి, కొత్తగా ఎక్కడైతే డ్రైనేజ్లు వేయాలో వాటిని గుర్తించడం, వీధి దీపాలు వెలుగుతున్నాయా? లేదా వెలగని పక్షంలో వీధి దీపాలు వెలిగేలా చూడటం, ముఖ్యం వచ్చేది ఎండాకాలం కాబట్టి ప్రజలందరికీ మంచి నీరు అందేలా చూడటం, అందుకోసం ప్రతి ఇంటికీ మంచి నీటి కుళాయి ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజలతో నేరుగా మమేకం కావడానికి నాకు ఇది అవకాశమని, ప్రజల యొక్క బాధలు తెలుస్తున్నాయని, వాళ్ళ సమస్యలు తెలుస్తున్నాయని, ఎక్కడ ఏ సమస్య ఉందో వాటన్నిటిని కూడా అతి తొందరలో మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి నివేదిక ఇచ్చి వారి ద్వారా నిధులు మంజూరు చేయించి, ఈ ప్రాంతాన్ని అంతటిని కూడా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఒక్క రోజు క్యూలో రెండు గంటల పాటు నిలబడి మాకు ఓటు వేసిన దానికి ఐదు సంవత్సరాలు వారిని కాపు కాసుకునే కాపలా వ్యక్తులుగా, ఎమ్మెల్యేగా మా బాధ్యతలు మేము నిర్వర్తించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్, తహసీల్దార్ పి. శ్రావణ్ కుమార్, మున్సిపల్ డిఈ సాయి రాం, వివిధ శాఖల అధికారులు, టీడీపీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తీరంలో అన్నదానం

**విడవలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మత్స్యకార సంక్షేమ కులాల ఉపాధ్యాక్షులు ఆవుల వాసు జన్మదిన సందర్భంగా పొన్నపూడి రామచంద్రపురం పంచాయతీ నందు రామచంద్రపురం టిడిపి నాయకులు అభయాంజనేయ స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ మత్స్యకార టిడిపి నాయకుడైన ఆవులు వాసు ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



# కొత్తపల్లి శ్రీరామనవమి ఉత్సవాల్లో.. ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** శ్రీరాముని దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. కావలి రూరల్ మండలం కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీరామనవమి ఉత్సవాల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని రామాలయం శివాలయం దేవస్థానాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలు సంతోషంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డికి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముందుగా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలుపుతూ శ్రీరాముని దీవెనలతో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని సకల గుణ సంపన్నుడు శ్రీరాముడు. శ్రీరాముడికి ఎన్ని కష్టాలు ఎదురైన ఏనాడు దర్మం వీడలేదని అబద్ధం ఆడలేదని ప్రజారంజక పాలకుడు శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శనీయమని ఆ జానకి వల్లబుడి ఆశీస్సులు ప్రజలందరిపై సదా ఉండాలని ఆయన కోరుకున్నారు.కొత్తపల్లి అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని, ఎలక్షన్‌లో నాకు అండగా నిలబడిన గ్రామం కొత్తపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కొత్తపల్లి, సిరిపురం,చలంచర్ల గ్రామ చెరువులు కి సోమశిల నీళ్లు తేవటమే నా ధ్యేయంమని తెచ్చి తీరుతానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ఏఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు శనివారం విడదలైన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో తమ సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరం పరీక్షకు 127 మంది విద్యార్డులు హాజరు కాగా 122 మంది, ప్రథమ సంవత్సరంలో 180 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 175 మంది విద్యార్డు లు ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో సయ్యద్ లతీఫా, ఏకృష్ణవేణిలు 963 మార్కులు, ఎం. పీసీ విభాగంలో ఎం.నందిని 946, హెచ్ఎసీ విభాగంలో బిశృతి 925 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచారు. ప్రతిభ చాటిన విద్యార్థులు ప్రి న్సిపాల్, అధ్యాకులు అభినందించారు. ఎమ్మార్ ఆర్ జూనియర్ కళాశాలలో సిహెచ్ వేదాముకి 987, బైబీసీ నందు ఎల్ వెంగమ్మ 983 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు మంచి ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ప్రిన్సిపాల్ ఆంజనేయులు అభినందించారు.

## తప్పుడు ప్రచారం చేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు : ఎమ్మెల్యే



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** టీడీపీ ప్రతిష్టకు భంగం కలిగించేలా తప్పుడు ప్రచారం చేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టేలా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్రెడ్డి టిటిడి గోశాలలో గోవుల మరణాలపై చేస్తున్న అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రశాంతతకు భంగం కలిగించి అలజడి సృష్టించేందుకు టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. 2,668 గోవులున్న గోశాలలో 260 మందికి పైగా ఉద్యోగులు విధులు నిర్వహిస్తూ సంరక్షించుకుంటున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆధునాతన సదుపాయాలతో ప్రతిరోజు గోశాలను శుభ్రం చేస్తున్నారన్నారు. జనన, మ రణాల వివరాలను గోశాల రిజిస్టర్ లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగిస్తూ అసత్య ఆరోపణలు చేస్తున్న భూమనపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

# పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా ఎస్‌ఈ విజయన్ తెలిపారు శనివారం వింజమూరు పంచాయతీ పరిధిలోని లెక్కల వారి పాలెం గ్రామంలో గుండ్లపల్లి కళ్యాణ్ ఇంటిపై పీఎం సూర్యగర్ పథకం ద్వారా ఏర్పాటు చేసిన సోలార్ ప్యానల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు విద్యుత్ శాఖ సోలార్ విద్యుత్తు ఏర్పాట్లపై ప్రజలకు అవగాహన కల్పిస్తుందన్నారు. సోలార్ యూనిట్లు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చి ప్రోత్సహిస్తుందని తెలిపారు. సోలార్ యూనిట్ ఏర్పాటుతో ఉత్పత్తి అయిన విద్యుత్తును అవసరాన్ని సరిపడా మిగిలిన విద్యుత్తును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని దీని ద్వారా ఆదాయాన్ని పొందవచ్చు అన్నారు గృహ సముదాయాలు ఆసుపత్రులు దుకాణ సముదాయాలలో వీటిని ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపారు మూడు కిలోమీటర్ల వరకు రాయితీ పొందవచ్చు అని తెలిపారు ఒక కిలో వాట్ 30,000 రెండు కిలో వాట్లకు 60000 మూడు కిలోవాట్లకు 78000 కేంద్ర ప్రభుత్వం రాయితీ ఇస్తుందన్నారు ఈ మొత్తాన్ని యూనిట్ ఏర్పాటు చేసిన తర్వాత 45 రోజుల్లో వినియోగదారుని బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు యూనిట్ మొత్తానికి బ్యాంకు రుణం కూడా పొందే అవకాశం ఉందన్నారు నెలకు 300యూనిట్లు వినియోగించుకునే పని అయితే ఒక్క కిలో వాట్ యూనిట్ ఏర్పాటు చేసుకుంటే సరిపోతుంది అన్నారు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకున్న వినియోగదారులు నిరంతరాయంగా విద్యుత్ సరఫరాను పొందవచ్చు బిల్లుల ఆదాతో పాటు మిగిలిన విద్యుత్తును విద్యుత్ శాఖ కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఒక యూనిట్ ఖరీదు 2రూపాయల 9 పైసలు వంతెన విద్యుత్ శాఖ కొనుగోలు చేస్తుందన్నారు. వెంటనే అవసరమైన వారు జాతీయ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కరెంట్ బిల్లు బ్యాంకు వివరాలు నమోదు చేయాలన్నారు 1000 రూపాయలు నమోదు ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకున్న తరువాత అవసరమైన కంపెనీని వినియోగదారుడు ఎంచుకోవాల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియ పూర్తయిన 15 రోజుల్లో ఖాతాదారులకు జమ చేయబడుతుందన్నారు వింజమూర్ సబ్‌స్టేషన్ పరిశీలించారు ఏడిఈ కృష్ణమోహన్ ఏఈ నాగూర్ వలి తదితరులున్నారు.


# కాటేపల్లి ఎస్టీ కాలనీలో పౌష్టికాహార దినోత్సవం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పౌష్టికాహారం పక్షోత్సవాలలో భాగంగావింజమూరు మండలం కాటేపల్లి ఎస్టీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో శనివారం అంగన్వాడి కేంద్రాల పరిధిలో కార్యకర్తలు సుహాసిని ఎస్కే మస్తాన్, వసంత, ఎం.ఝాన్సీ, రమణమ్మల ఆధ్వర్యంలో సూపర్వైజర్ షకీలా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వింజమూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని పద్మజాకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గర్భవతులు బాలింతలు చిన్నారులు పోస్టాహారం లోపం లేకుండా అంగన్వాడీ కార్యకర్తలు ఆయా పరిధిలోని మహిళలకు అవగాహన కల్పించాలన్నారు అలాగే చిన్నారుల పెరుగుదల సంరక్షణ గురించి తెలియజేయాలన్నారు గర్భవతులు బాలింతలు ఆకుకూరలు తదితర పోషకాలతో కూడిన ఆహారాన్ని అంగన్వాడి కేంద్రం ద్వారా అందరికీ అందజేస్తున్నామని పాలు గుడ్డు తదితరాలతో తమ పోషకాహార లోపాలు తగ్గించుకోవాలన్నారు. చిన్నారుల పెరుగుదలను గుర్తించి వారికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లల బరువులను తూచి వారి తల్లులకు తెలియజేయాలన్నారు. అలాగే పిల్లల్లో వచ్చే ఊబకాయం గురించి ఈ కార్యక్రమంలో గర్భవతులు బాలింతలు కిశోర బాలికలు, చిన్నారులు తదితరులు ఉన్నారు.

# టీటీడీ గోశాలలో గోవులు మృతి చెందాయని తప్పుడు ప్రచారం

## టీడీపీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని టీడీపీ జిల్లా కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజెర్ల వెంకటేశ్వర్ రెడ్డి శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో తిరుమల తిరుపతి దేవస్థానాన్ని భ్రష్టు పట్టించింది. ఆఖరకు భక్తులు పరమ పవిత్రంగా భావించే లడ్డు తయారీలో కూడా కల్తీ నెయ్యిని వాడింది అన్నారు. తిరుమల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైసిపి ప్రభుత్వ హయంలో అక్రమాలు జరిగాయని, తిరుమల పవిత్రత మంట కలిపారని ఆయన తెలియజేశారు. సామాన్య భక్తులను గాలికొదిలి వీఐపీ సేవలో తరించారు. బ్రేక్ దర్శనాలను కూడా అమ్ముకున్న ఘనత వైసిపి ప్రజాప్రతినిధుల్ని మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తిరుమల దేవస్థానము పవిత్రతను కాపాడటానికి, సామాన్య భక్తులను మెరుగైన సేవలు అందించడానికి అనేక చర్యలు తీసుకుందని. అదేవిధంగా వైసిపి ప్రభుత్వం హయంలో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టింది. ఈ విచారణ కారణంగా నాడు వైసిపి నాయకులు చేసిన అరాచకాలు బయటకు వస్తున్నాయి. వాటి నుండి దృష్టి మార్చడానికి టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి టిటిడి గోశాలలో గోవులు మృతి చెందాయని దృష్ప్రచారం చేస్తున్నారని తెలియజేశారు. టిటిడి గోశాలలో గోవులు సంరక్షణ కొరకు 260 మందికి పైగా సిబ్బంది పనిచేస్తూ, గోశాలలో ఉన్న 2668 గోవులను కంటికి రెప్పలా చూసుకుంటున్నారని తెలిపారు. తిరుమలలో వైసిపి హయంలో జరిగిన అక్రమాలను, అపాచారాలను సరిదిద్ది తిరుమల పవిత్రను కూటమి ప్రభుత్వం కాపాడుతుంది. దీనితో కూటమి ప్రభుత్వం కు మంచి పేరు వస్తుండటంతో దానిని చూసి ఓర్వలేక వైసిపి పార్టీ భూమన కరుణాకరరెడ్డి ఆధ్వర్యంలో అనేక కుట్రలు పాల్పడుతానని ఆయన తెలియజేశారు. నాడు వైసిపి ప్రభుత్వం వీఐపీ సేవలో తరిస్తే నేడు కూటమి ప్రభుత్వం సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తు, సర్వ దర్శనం చేసుకొనే భక్తులకు త్వరిత గతిన దర్శనం అయ్యే విధంగా అనేక చర్యలు చేపట్టిందని తెలిపారు. ఉచిత అన్నదానంలో వడ్డించే భోజనం విషయంలో గాని, ప్రసాదాలులో గాని నాణ్యతా ప్రమాణాలు మెరుగు పరిచిందన్నారు. భూమనకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే తిరుమలలో సర్వ దర్శనం చేసుకొని బయటకు వచ్చిన భక్తులను అడిగితే ఎవరి పాలనలో తిరుమల ఎలా ఉందో భక్తులే చెబుతారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# మాజీ ఎమ్మెల్యే మేకపాటి ఆశీర్వాదం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం రావులకొల్లు గ్రామంలో వైఎస్సార్సీపీ నాయకులు కుర్రా వెంకటేశ్వర్లురెడ్డి కుమార్తె వివాహ నలుగు కార్యక్రమానికి హాజరై నూతన వధువును మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆశీర్వదించారు. అంతకు ముందుగా గ్రామంలోని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు. అదేవిధంగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నాల్గవ వార్డు జెఆర్ పేటలో గోపిరెడ్డి రామిరెడ్డి కుమారుడు వివాహ నలుగు కార్యక్రమానికి హాజరై నూతన వరుడిని ఆశీర్వదించి కుటుంబసభ్యులకు శుభాభినందనలు తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో బూదళ్ల ప్రశాంత్‌రెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై వారికి అభినందనలు తెలిపారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

# పేదింటి విద్యార్థికి అభినందనలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** రెక్కాడితే గాని డొక్కాడని ఓ నిరుపేద కుటుంబంలో పుట్టిన ఆడబిడ్డ తల్లిదండ్రుల కష్టాన్ని మనసులో ఉంచుకొని కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించి అందరి అభినందనలు అందు కున్నది వింజమూరు పంచాయతీ పరిధిలోని జిబికేఆర్ ఎస్టీ కాలనీకి చెందిన ఆ విద్యార్థిని ఏకశిరి శ్రావ్య యాకసిరి భవాని వెంకటేశ్వర్లు దంపతులకు జన్మించిన ఈ బిడ్డ అతి కష్టం మీద చదువుతూ ఉంది తండ్రి జీవనోపాధి కోసం కూలి పనులు చేసుకుంటూ బిడ్డను చదివిస్తూ ఉన్నా డు. ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో వెయ్యి మార్కులకు 960 మార్కు లు సాధించి తమ ప్రతిభను చాటింది. ఆ విద్యార్థిని భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి ఉత్తమ ఫలితాలు సాధించి గొప్ప స్థానాన్ని పొందాలని స్థానిక సొసైటీ మాజీ చైర్మన్ జూపల్లి రాజారావు చేబ్రోలు వసంతరావు భోజనపు ఆనంద బాబులు ఆమె స్వగృహానికి వెళ్లి మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. తల్లిదండ్రుల కష్టాన్ని మరిచిపోకుండా భవిష్యత్తులో కూడా కష్టపడి చదివి ఉన్నత చదువులు చదివి నీ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గోసు మహేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# ఇంటర్‌లో 'విజ్ఞాన్' విద్యార్థుల విజయకేతనం

**చేజర్ల, మేజర్‌న్యూస్ :** ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి శనివారం విడుదలైన ఫలితాలలో తమ విద్యార్థులు విజయ కేతనం ఎగురవేశారని చేజర్లలోని విజ్ఞాన్ జూనియర్ కాలేజీ నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ గ్రూపులో షేక్.మఫ్రిన్ తాజ్ 470 మార్కులకు గాను 450 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానంలోనిలువగా, జి.సుహాసిని 407, మార్కులు సాధించి మండల తృతీయ స్థానంలో నిలిచారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపు నందు షేక్ ఫర్విన్ 1000 మార్కులకు గాను 981 మార్కులతో, కె.మాధవి 965 మార్కులతో మండల ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. సీనియర్ సీఈసీ నందు 1000 మార్కులకు గాను 837 మార్కులతో జి.రాములమ్మ మండల ప్రథమ స్థానంలో నిలిచారు. ఘన విజయం సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం కాలేజీలో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో అభినందించారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులు మాట్లాడుతూ.. కళాశాల యాజమాన్యం ప్రోత్సాహం, అధ్యాపకుల అంకిత భావంతో కూడిన చక్కటి విద్యా బోధనతో తాము ఈ ర్యాంకులు సాధించ గలిగామని తెలిపారు. కళాశాల నిర్వాహకులు మాట్లాడుతూ.. తమ విద్యార్థులు మండల స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడం గర్వకారణంగా ఉందన్నారు.

ఉత్తమ ఫలితాలతో తమ కాలేజీ అభివృద్ధికి సహకరిస్తున్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ యం.సుధాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బి.భవాని, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.చంద్రమోహన్ అకాడమిక్ ఇన్‌ఛార్జ్ పి.వెంకట నరసయ్య. ఏఓ వి.సుకన్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

# బుచ్చిరూరల్ మండలంలో పల్లెకు పోదాం కార్యక్రమం



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశానుసారం, నెల్లూరు జిల్లా బీజేపీ అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి పిలుపు మేరకు బుచ్చిరెడ్డిపాళెం రూరల్ మండల అధ్యక్షుడు సిద్ధన మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం పల్లెకు పోదాం (గావ్ ఛలో అభియాన్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మండల ఇన్‌చార్జ్ కాకు విజయలక్ష్మి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం 9గంటలకు బుచ్చిరెడ్డిపాళెం రూరల్ మండలంలోని కట్టుబడిపాలెం పంచాయతీ శ్రీపురంధరపురం గ్రామం (9వ బూత్)లో వెలసినటువంటి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం, అనంతరం రచ్చబండ కార్యక్రమం చేయడం జరిగింది. తదుపరి బుచ్చిరెడ్డిపాళెం మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండలంలోని బూత్ కమిటీ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పూర్వ మండల అధ్యక్షులు గండి రఘురామయ్య, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గంజం పెంచల ప్రసాద్, ఓబీసీ మోర్చా ఆర్టీఐ సెల్ కన్వీనర్ కీలుకుప్ప శ్రీనివాసులు, యువ మోర్చా జిల్లా కార్యదర్శి గెండి పెంచలక్రిష్ణ, మండల ప్రధాన కార్యదర్శులు పెజ్జాయి క్రిష్ణారెడ్డి, అల్లం మస్తానయ్య, మండల కార్యదర్శులు చింతపంటి శేఖరయ్య, మచ్చా కోటేశ్వరరావు, గంగ్రెడ్డి చిన్న జగ్రాయిరెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు నెల్లూరు సుబ్రహ్మణ్యం, దళిత మోర్చా మండల అధ్యక్షుడు కట్టా ఏడుకొండలు, ఓబీసీ మండల ప్రధానకార్యదర్శి గుంజి మల్లికార్జున, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు రాగి ప్రసాద్, పార్టీ నాయకులు గుడి అంకయ్య, పెజ్జాయి ప్రసన్న కుమార్, భూమిరెడ్డి రవిచమద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన మర్రిపాడు ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు






**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యను అభ్యసించిన ఇంటర్మీడియట్ విద్యార్థులు శనివారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ప్రతిభను కనపరిచారు. మండల కేంద్రమైన మర్రిపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంకు సంబంధించి 75వాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ ద్వితీయ సంవత్సరంలో సీఈసీ గ్రూపులో కే.అనిత 944 మార్కులు సాధించగా సిహెచ్ లక్ష్మీ ప్రసన్న అదే సిసి గ్రూపులో 841 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంకు సంబంధించి సీసీ గ్రూపులో ఎన్.నాగశ్రీ 454 మార్కులు సాధించగా పి.జాహ్నవి 403 మార్కులు సాధించింది. దీంతో ప్రథమ సంవత్సరం ఉత్తీర్ణత 43 శాతంగా నమోదయింది.

**మర్రిపాడు కేజీబీవీలో..**

మండల కేంద్రమైన మర్రిపాడులోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలోని ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రతిభను కనపరిచారు. సీనియర్ ఇంటర్లో 90.48 ఉత్తీర్ణత శాతాన్ని కనపరచడం జరిగింది. ప్రథమ సంవత్సరంలో 62.86శాంతంగా ఉత్తీర్ణత సాధించారు. అయితే ఆ విద్యార్థులు ఒకేషనల్ గ్రూపు అయిన ఏ అండ్‌టీలో సాధించడం జరిగింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో వి.భార్గవి 972, టి.ప్రసన్న 963 మార్కులు సాధించగా జూనియర్ ఇంటర్లో జె వేదవతి 489, కే.దీక్ష, జి సురేఖలు 488 మార్కులు సాధించారు.

**నందవరం మోడల్ పాఠశాలలో..**

మర్రిపాడు మండలంలోని నందవరం ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో 86శాతం సాధించి ప్రతిభను కనబరిచింది. ఈ నేపథ్యంలో సీనియర్ ఎంపీసీలో చైతన్య 912, సీనియర్ బైపీసీలో సమీరా 809, జూనియర్ ఎంపీసీలో జ్ఞాపిక 397 మార్కులు సాధించారు. ఏది ఏమైనప్పటికీ కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా జిల్లాలోని మర్రిపాడు మండలంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రస్తుత ఏడాది ప్రతిభను చూపి పలువురికి ఆదర్శవంతమయ్యారు.

# పొదలకూరులో 'విజ్ఞాన్' విద్యార్థుల విజయకేతనం



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి శనివారం విడుదలైన ఫలితాలలో తమ విద్యార్థులు విజయ కేతనం ఎగురవేశారని పొదలకూరు లోని విజ్ఞాన్ జూనియర్ కాలేజీ నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ గ్రూపులో దేవళ్ళ నిత్యకృతిక 470 మార్కులకు గాను 465 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానంలో నిలువగా, షేక్ తస్లీమా, వి.హేమంత్ 464మార్కులు సాధించి మండల సెకండ్‌గా నిలిచారు. జీ.సాయి కీర్తి 460 మార్కులతో మండల తృతీయ స్థానంలో నిలువగా, జీ.లిఖిత, కె.హర్షవర్ధన్ 459 మార్కులతో మండల చతుర్ధ స్థానాలు కైవసం చేసుకున్నారు. జూనియర్ సీఈసీ గ్రూపు నందు 500 మార్కులకు గాను అచ్చి నందిని 453మార్కులతో మండల ఫస్ట్ సాధించగా, రాపూరు రమ్య 441 మార్కులతో మండల సెకండ్ సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపు నందు 1000 మార్కులకు గాను ఎస్.కార్తిక్ 981 మార్కులు, షేక్.సమీర్ 980 మార్కులు, టీ.వీ కార్తిక్ 975 మార్కులతో మండల ద్వితీయ, తృతీయ, చతుర్ధ స్థానాలను కైవసం చేసుకున్నారు. బైపీసీ గ్రూప్ నందు షేక్.సజన 440 మార్కులకు గాను 387 మార్కులతో కళాశాల ప్రథమ స్థానం పొందింది. సీనియర్ సీఈసీ నందు 914 మార్కులతో వి.అభిషేక్, బైపీసీ నందు 854 మార్కులతో ప్రవళిక కళాశాల ప్రథమ స్థానంలో నిలిచారు. 38మందికి పైగా విద్యార్థులు 400పైగా మార్పులు సాధించారని వెల్లడించారు. ఘన విజయం సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం కాలేజీలో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో అభినందించింది. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులు మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం ప్రోత్సాహం, అధ్యాపకుల అంకిత భావంతో కూడిన చక్కటి విద్యా బోధనతో తాము ఈ ర్యాంకులు సాధించ గలిగామని తెలిపారు. కళాశాల నిర్వాహకులు మాట్లాడుతూ.. తమ విద్యార్థులు మండల స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. ఉత్తమ ఫలితాలతో తమ కాలేజీ అభివృద్ధికి సహకరిస్తున్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎం.సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎ.సుబ్బారావు, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ జీ.ఎన్ రెడ్డి, అకడమిక్ ఇన్‌ఛార్జ్ కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ ఏ.చంద్రశేఖర్ అధ్యాపకులు పాల్గొన్నారు.

### శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల

## ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం



**కావలి, మేజర్‌న్యూస్ :** శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కావలి, ఉదయగిరి రోడ్డులోని శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో ఎస్.కె సోనియా సుల్తానా 991/1000 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించగా, జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో ఐ.రీతుప్రియ 464 /470 బి.చైతన్య 464/470 కే.షణ్ముఖ లక్ష్మి 463/470 ఎస్.వర్షిత 463/470 ఆర్.గీతాంజలి 463/470, పీవీఎల్ తేజశ్రీ 462 /470 ఎస్.చందన 460/470, ఎస్కే రిజ్వానా 460/470మార్కులతో విజయం సాధించారు. పరీక్షలలో ప్రతిభ కనపరచిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ బట్టేపాటి అశోక్ కుమార్, డైరెక్టర్లు, అధ్యాపకులు అభినందించారు.

## పల్లె పల్లెకు భారతీయ జనతా పార్టీ కార్యక్రమం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** పల్లె పల్లెకుభారతీయ జనతా పార్టీ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం వింజమూరు మండలం శంఖవరం గ్రామంలో ప్రజలతో మమేకమయ్యేందుకు భారతీయ జనతా పార్టీ తరపున జిల్లా ఉపాధ్యక్షులు పులిచెర్ల వెంకటనారాయణ రెడ్డి మండల అధ్యక్షులు డేగ మధు స్థానిక నాయకులు మెడ బలిమి రామచంద్రయ్య, భూమిరెడ్డి, పెంచల్ రెడ్డి తదితరులతో కలిసి గ్రామంలో తిరిగి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ పిల్లలతో కాసేపు ముచ్చటించి వాళ్లకి ఇచ్చేటువంటి మెనూ పరిశీలించారు. అలాగే స్కూలు దగ్గర ఉన్నటువంటి డ్రైనేజీ సమస్యను ఎండిఓదృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్తు సమస్యను జిల్లా ఎలక్ట్రికల్ ఎస్సీ దృష్టికి తీసుకెళ్లారు. హెల్త్ క్లినిక్ మీద ఆరోపణలు వచ్చిన సందర్భంలో దాన్ని కూడా సందర్శించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు స్థానికులు ఉన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో శ్రీ వశిష్ట విద్యార్థులు విజయకేతనం




**కావలి, మేజర్‌న్యూస్ :** శనివారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కావలి పుల్లారెడ్డి నగర్‌లో ఉన్న శ్రీ వశిష్ట జూనియర్ కళాశాల విద్యార్థులు పట్టణంలో ప్రభంజనం సృష్టించారు. స్థాపించిన గత నాలుగు సంవత్సరాల నుండి వరుసగా ఇంటర్మీడియట్లో టౌన్ ఫస్ట్ సాధించిన ఏకైక విద్యాసంస్థ వశిష్ట కాలేజీ జూనియర్ ఇంటర్ వై. పూజిత చౌదరి, హాల్ టికెట్ నెంబర్ 2518132629. 466/470 టౌన్ ఫస్ట్ అలాగే సీనియర్ ఇంటర్ విద్యార్థిని కే.లక్ష్మి హాల్ టికెట్ నెంబర్ 2518229496. 991 /1000 టౌన్ ఫస్ట్ సాధించి రికార్డు నెలకొల్పారు. అనంతరం కరస్పాండెంట్ సురేంద్రరెడ్డి మాట్లాడుతూ.. కళాశాల విద్యార్థుల భవిష్యత్తు తమ చదువుకునే చదువు మీద ఆధారపడి ఉంటుందని అలాగే నాణ్యమైన విద్యను అందించే ఏకైక విద్యాసంస్థ శ్రీ వశిష్ట జూనియర్ కళాశాలకె సొంతం అని తెలిపారు. అన్ని వసతులతో విద్యార్థులకు క్రమశిక్షణ, విద్యతోపాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించడం కళాశాల యొక్క ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నైపుణ్యాభివృద్ధిపై అవగాహన



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. 10వతరగతి విద్యార్థులకు ఈనెల3వతేదీ నుండి నిర్వహిస్తున్నామని, శనివారంతో ముగిసిందని ప్రధానోపాధ్యాయిని సి.హెచ్.అనంతలక్ష్మి పేర్కొన్నారు. సమగ్రశిక్ష స్కిల్ డెవలప్‌మెంట్‌ల ఆధ్వర్యంలో ఇండస్ తరపున ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహించామని ఆమె తెలిపారు. ఒకేషనల్ ఉపాధ్యాయులు గొల్లపాటి ఎజ్రా బ్యూటి అండ్ వెల్నెస్ అంశం గురించి సూచనలు చేశారు. యువతకు ఇంటర్న్‌స్ అవకాశాలు కల్పించడమే ఈకార్యక్రమ ఉద్దేశ్యమని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు సెలూన్, బ్యూటిపార్లర్‌లకు వెళ్ళి ప్రాక్టికల్ అనుభవాన్ని, అందులో నైపుణ్యాలను నేర్చుకున్నారన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందిస్తాయన్నారు. పరిశ్రమల్లో తక్షణమే ఉపాధికి మార్గం లభిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో వి.సి. బి.వి మల్లికార్జునరావు, విద్యార్థులకు పలు అంశాలను వివరించారు. వోకేషనల్ ఉపాధ్యాయుడు ఎజ్రా బ్యూటిపార్లర్‌లో ట్రిమ్మింగ్, బ్లీచింగ్, ఫేషియల్, హెయిర్‌కటింగ్, ఫేస్‌క్లీనింగ్, హెయిర్‌కలరింగ్, తదితరాలను విద్యార్థులచేత చేయించారు.

# దోమల దండయాత్ర చేస్తున్నాయి..



### అర్హులైన పేద బీసీలకు బీసీ కార్పొరేషన్ రుణాలు ఇవ్వాలి

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** సమస్యలు తెలుసుకునేందుకు బీజేపీ నేత మిడతల రమేష్ మూలాపేటలో ప్రజల నుండి తెలుసుకునేందుకు విధులలో పర్యటించారు. సూర్యాస్తమయం తర్వాత దోమ కాటు ఎక్కువగా ఉంటుంది. దోమల దండయాత్ర మూలంగా మనశ్శాంతిగా నిద్రపోలేక పోతున్నామని స్థానిక ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. స్వచ్ఛ సర్వేక్షన్ పథకం కింద కోట్లు వెచ్చిస్తున్న దోమల కట్టడి అంతంత మాత్రంగా ఉంది. ఒక సాధారణ కుటుంబం రాత్రిలో నిద్రపోయేందుకు దోమల నియంత్రణకు లిక్విడ్, బ్యాటు, అగ్రోత్తులు, కాయల్స్ రూపంలో ఎనిమిది వందల రూపాయలు అదనపు ఖర్చు చేస్తున్నారు. అయినా ప్రయోజనం ఉండడం లేదు. నీరు నిల్వ ప్రాంతాలలో మున్సిపల్ కార్పొరేషన్ దోమల నిరోధక మందులు స్ప్రేయింగ్ తగినంతగా లేదు. లార్వా పెరగకుండా చర్యలు తీసుకోవాలి. వీధులలో ఫాగింగ్ పెంచాలనీ కార్పొరేషన్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. బీసీ రుణాలు పారదర్శకంగా ఇవ్వాలి. కొంతమంది బీసీ కార్పొరేషన్ రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్నాము.మాకు పాలకుల చేత సిఫారస్ చేయించుకునే శక్తి లేదని బిజెపి నాయకత్వం కు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.రాజకీయాలకు దూరంగా ఉంటున్న వాళ్లకు కుటుంబ పోషణ కష్టంగా అర్హులైన పేద బీసీలకు రుణ సదుపాయం కల్పించాలని ప్రజలు బిజెపికి విజ్ఞప్తిచేశారు. అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రధాన మోడీ అంత్యోదయ లక్ష్యమని రమేష్ ప్రజలకు తెలిపారు. రుణాలు పారదర్శకంగా ఇచ్చే విధంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు దృష్టికి ఈ సమస్యకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పద్మ శ్రావ్య నాగవేణి శిరీష కుమార్ భాస్కర్ ఏవి సుబ్బయ్య నాగేంద్ర సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నాయకులు శుభాకాంక్షలు



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** టీడీపీ మత్స్యకార నాయకుడు ఆవుల వాసు జన్మదిన సందర్భంగా తీర ప్రాంతంలోని మత్స్యకారి నాయకులు ఆయనకు శనివారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు కూనిగారి శీనాయ మాట్లాడుతా ఇలాంటి పుట్టినరోజు జరుపుకోవాలని కోరుకుంటూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోడూరు తాతరాం కూనిగారి సీనయ్య, కోడూరు పోలయ. కిష్ణపట్నం నరసింహ, వాయిల సీనయ్య, పామాంజి ఏదగిరి. కోడూరు గోవిందు స్వామి, వాయిలా ఏదగిరి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఫీజులు ఇవ్వకుండా విద్యార్థుల్ని

# ఉన్నత విద్యకి దూరం చేస్తున్న కూటమి సర్కారు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఇంజనీరింగ్, డిగ్రీ, ఫార్మసీ, ఎంబీఏ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిల్ని కూటమి సర్కారు చెల్లించని కార ణంగా ఉన్నత విద్యార్థులు పై చదువులకి దూరమ వుతున్నారని వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం ఎస్వి యూనివర్సిటీ అధ్యక్షులు మనం ప్రేమ్‌కుమార్ తెలిపారు. కూటమి ప్రభుత్వ పది నెలల పాలనా కాలంలో విద్యార్థుల కు ఫీజులు రాక ఉన్నత విద్యకి దూరం అవుతున్నారని మండి పడ్డారు. గత బకాయిలు 3,900 కోట్ల రూపాయిలకు ప్రభుత్వం కేవలం 1300 కోట్లు మాత్రమే విడుదల చేసిందన్నారు. అది కూడా మాజీ సీయం జగన్ మోహన్ రెడ్డి యువత పోరు కి పిలుపునిచ్చి రాష్ట్ర వ్యాపితంగా ఉద్యమించిన తర్వాతే విడుదల చేసిందని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం లో 3,900 కోట్ల రూపాయలు చెల్లించాలన్నారు. కానీ కేవలం బడ్జెట్ లో 2500 కోట్లు మాత్రమే కేటాయింపులు చేసారని తెలిపారు. పరీక్ష ఫీజుల కోసం కోర్సు ఫీజు మొత్తం చెల్లించాలని యాజమాన్యాలు విద్యార్థుల్ని తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నా కానీ ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. విద్యార్థుల ఫీజు బకాయిల్ని తక్షణమే విడుదల చేయాలని, ఫీజుల కోసం విద్యార్థుల్ని వేధించే కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.

### బాలికల జూనియర్ కళాశాలలో 60 శాతం ఉత్తీర్ణత

కార్వేటినగరం, మేజర్ న్యూస్: కార్వేటినగరంలోని బాలికల జూనియర్ కళాశాలలో 60శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ గాయత్రి దేవి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ బైపీసీలో 86% వీరిలో మధుర మీనాక్షి 951 మార్కులు, సీనియర్ బైపీసీలో మీనా 928, అనిత 901, ద్వితీయ సంవత్సరం సీఈసీ లో రోహిత 841, మొదటి సంవత్సరం బైపీసీలో రోహిత 413, లాహిరి 396 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు.

### అదాని విద్యా మందిర్ విద్యార్థులు

# అద్భుతమైన ఫలితాలు

### ప్రశంసించిన ఉపాధ్యాయులు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో అదానీ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించి విజయ భేరీ మోగించారు. ఈ విషయాన్ని అదాని విద్యా మందిర్ తెలియజేసింది. శనివారం విడుదలైన ఈ ఫలితాల్లో ఇంటర్మీడియట్ మొదటి బ్యాచ్‌లోనే 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొంది. 22 మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొందినట్లు తెలియజేశారు. ఖుషి కుమారి ముత్తుకూరు మండలంలో 98శాతం స్కోరుతో కళాశాల టాపర్‌గా నిలిచినారు. ఏడుగురు విద్యార్థులు 90శాతం కంటే ఎక్కువ సాధించినట్లు అదాని విద్యా మందిర్ తెలియజేసింది. అదానీ ఫౌండేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ ప్రీతి అదానీ ఆధ్వర్యంలో అదానీ గ్రూప్ విద్య, వైద్యం, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు ఇతర అవసరమైన రంగాల ద్వారా పేద ప్రజల జీవితాలను మారుస్తోందని అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ అన్నారు. ఏకెపిఎల్ సీఈఓ డైరెక్టర్ జార్జ్ థామస్, చీఫ్ అకడమిక్ ఆఫీసర్ డాక్టర్ కవిత నాగపాల్, అదానీ విద్యా మందిర్ ప్రిన్సిపాల్ జె.శ్రీనివాస, ఖుషి కుమారి, బి.దేవి, కె.జ్యోత్స్న, ఎన్.స్రవంతి, వందన యాదవ్ ఇతర విద్యార్థులను అభినందించారు.

### పేకాట స్థావరాలపై పోలీసుల మెరుపు దాడి



**దగదర్తి, మేజర్‌న్యూస్ :** దగదర్తి పోలీసులకు అందిన సమాచారం మేరకు సున్నం బట్టి అటవీ ప్రాంతంలో పేకాట స్థావరాలపై దగదర్తి ఎస్ఐ జంపాని కుమార్ వారి సిబ్బంది మెరుపు దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 19,130 నగదుని స్వాదినపరచుకొని కేసు నమోదు చేశారు. మండలంలో పేకాట కోడిపందాలు లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

### వెంగల్ శెట్టి కుటుంబాన్ని పరామర్శ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో 39 వార్డులో వైఎస్ఆర్సిపి నాయకురాలు వెంగల్ శెట్టి కళ్యాణి వారి మామ అనారోగ్యంతో ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రెస్ రోడ్‌లో ఉన్న వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం విషయం అడిగి తెలుసుకుని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేతోపాటు వైఎస్ఆర్సిపి నాయకులు ఉన్నారు.

### నేడు కోదండరాం స్వామి ఆలయంలో కల్యాణోత్సవం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బొంటు వీధిలో వెలసిన శ్రీ హనుమంతు లక్ష్మణ సీత సమేత కోదండ రామస్వామి ఆలయంలో శనివారం ఉదయం మూలవర్లకు అభిషేకం, ఉత్సవ మూర్తులకు తిరుమంజనం, సత్యనారాయణ స్వామి వ్రతం, స్వామివారికి సాయంత్రం కళ్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కళ్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలన ఏర్పాటు చేశారు.

# పౌష్టికాహార ప్రయోజనాలు తెలుసుకోవాలి : సీడీపీఓ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పౌష్టికాహార ప్రయోజనాలను ప్రతి గర్భిణీ, ప్రతి బాలింత, ఇతర మహిళలు కూడా తెలుసుకోవాలని ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత కోరారు. ఆత్మకూరు మండలంలోని కరటంపాడు మెయిన్ అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.కేశవనారాయణమ్మ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్‌లో భాగంగా పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహించగా అతిధిగా పాల్గొన్న సిడిపివో సునీలత ప్రసంగించారు. పౌష్టికాహార ప్రదర్శనను ఆమె పరిశీలించి వాటిని గురించి మహిళలకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రతి తల్లీ, బిడ్డా ఆరోగ్య వంతంగా ఉండాలన్న లక్ష్యంగా ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తుందన్నారు. దాంతోపాటు తమకు అందుబాటులో స్వల్పవ్యయంతోనే లభించే పోషక విలువల ఆహారపధార్థాలను కూడా వినియోగించుకోవాలని ఆమె సూచించారు. పౌష్టికాహారం వలన కలిగెడి ప్రయోజనాలను వివరించేలా ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్ట్‌డైరెక్టర్ ఆదేశాలతో



ముమ్మరంగా గ్రామగ్రామాన, వాడవాడలా అవగాహనా సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. గర్భిణీలు, బాలింతలు తప్పకుండా పౌష్టికాహారం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని, సూచనలను పాటించాలని, ఆరోగ్య వంతంగా ఉండాలని ఆమె కోరారు. అందుబాటులో లభించే పోషకవిలువల ఆకుకూరలు, కూరగాయలు, పప్పుదినుసులు, అపరాలు తదితరాలను ఆమె వివరించారు. తల్లీ, బిడ్డలు రక్తహీనత లేకుండేలా తగినంతగా పౌష్టికాహరం తీసుకోవాలని ఆమె సూచించారు. ఈసందర్భంగా గర్భిణీలకు సాంప్రదాయతరహాలో శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.కేశవనారాయణమ్మ ప్రసంగించగా అంగన్‌వాడీ కార్యకర్తలు సామ్రాజ్యం, సురేఖ, నిర్మలాకుమారి, అనసూయ, బీబీజాన్, పలువురు గర్భిణీలు, బాలింతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో శ్రీ నేతాజీ వికాస్ జయకేతనం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని శ్రీ నేతాజీ వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థులు శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో జయకేతనం ఎగురవేశారు. సీనియర్ ఎంపీసీ గ్రూపులో వెయ్యి మార్కులకు గాను సిహెచ్ జస్వంత్ 985, పోలు భవ్య శ్రీ 985 మార్కులు, కే.మనోజ్ కుమార్ 984, ఎస్‌కే ఎండీ ఆసిఫ్ 984 మార్కులు సాధించి జయకేతనాన్ని ఎగురవేశారు. బైపీసీ గ్రూపులో 984 మార్కులు సాధించి ఇంతకు ముందు ఉన్న రికార్డును అధిగమించారు. అలాగే జూనియర్ ఇంటర్మీడియట్ ఫలితాలలో 470 మార్కులకు గాను జీ.లోకేష్ 464, యు.స్వాతి 464, పి.లక్ష్మిప్రియ 463, డి.గోవర్ధన్ 463, ఎం.లక్ష్మీప్రియ 460, పి.ఉమామహేశ్వరి 460, ఎన్.చరణ్ 460 మార్కులు సాధించి తమ ప్రతిభను చాటి చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కె.వి.రత్నం మాట్లాడుతూ.. మా విద్యార్థులు ఎన్నడూ లేని విధంగా కష్టపడి చదివారని వారి కృషి ఫలితమే ఈ అత్యధిక మార్కులు సాధించగలిగామని వారికి అభినందనలు తెలియజేశారు. ఉపాధ్యాయ బృందం కూడా ఆ విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో కృషిచేసి అత్యధిక మార్కులు సాధించేందుకు చేస్తామని తెలిపారు.

# అభాగ్యులకు ఆపన్నహస్తం అందిస్తున్న రిపోర్టర్ పకీరయ్య

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** అభాగ్యులకు ఆపన్న హస్తం అందిస్తూ సమాజ సేవలో విధులు నిర్వహిస్తూ, ప్రజాసేవలో నేను సైతం అంటూ ఉన్నదాంట్లో ఉడతా భక్తిగా ఆర్థిక సహాయం చేస్తూ ఆపద్బాంధవుడులా నిలుస్తున్నాడు రిపోర్టర్ పకీర్‌జి. వివరాలలోనికి వెళితే కలిగిరి మండలానికి చెందిన జి.పకీర్ ఆర్థికంగా వ్యాపార వృత్తిలో స్థిరపడ్డారు. సమాజ సేవలో పరితపించాలని దానికి ఒక వేదిక కావాలని ఆర్ టి వి రిపోర్టర్ గా సమాజానికి పరిచయమయ్యారు. పేదలంటే ఆయనకు మమకారం. అన్యాయం జరిగితే ఓర్చుకోని గుణం, అభాగ్యులకు ఆపద కలిగిందంటే కరిగిపోయే మనస్తత్వం, ఉన్నదాంట్లో పేదవారికి అభాగ్యులకు ఉడతా భక్తిగా ఆర్థిక సహాయం అందజేసి ఆ ఆనందంలో తరిస్తున్నారు. అందులో భాగంగా నియోజకవర్గంలోని పలు గ్రామాలలో అభాగ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం వింజమూరు పంచాయతీ పరిధిలోని జీబికేఆర్ ఎస్టి కాలనీకి చెందిన కిషోర్ విద్యుత్ షాక్‌కు గురై ప్రాణాపాయ



స్థితిలో ఉన్నారు. సుమారు 40శాతం శరీరం కాలిపోయింది. వైద్యం ఖర్చులకు డబ్బులు లేక మంచానికే పరిమితమై బాధను అనుభవిస్తున్నారు. విషయం తెలుసుకున్న రిపోర్టర్ వారి నివాసానికి వెళ్లి అతని భార్య అంజలికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని వారి కుటుంబానికి భరోసా కల్పించారు. ఇది తెలిసిన సీనియర్ సిటిజనుల సైతం శభాష్ విలేకరన్న అంటున్నారు.

# బీజేపీలో చేరిన యువకులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో శనివారం పలువురు యువకులు భారతీయజనతాపార్టీలో చేరారు. బిజెపి సీనియర్ నాయకుడు కరటంపాడు సుధాకర్, పట్టణ బిజెపి అధ్యక్షుడు నున్నా సంతోష్‌కుమార్‌ల ఆధ్వర్యంలో వారు పార్టీలో చేరారు. కరటంపాటి ఇంటివద్ద జరిగిన ఈకార్యక్రమంలో వెంకటేశ్వర్లు, విజయమ్మ, నాగేంద్ర, భాస్కర్, శేషు తదితరులు బిజెపిలో చేరారు. వారికి కరటంపాటి సుధాకర్ పార్టీ కండువాలు వేసి స్వాగతం పలికారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ తాము పార్టీ విధానాలు, కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులమై బిజెపిలో చేరామని, పార్టీ పటిష్టతకు, బలోపేతానికి తమవంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## దాసరి జయరామయ్య మృతి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** బ్రహ్మదేవి తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు దాసరి శ్రీనివాసులు తండ్రి దాసరి జయరామయ్య శనివారం స్థానికంగా మృతి చెందారు. దీంతో దాసరికి పితృవియోగం కలిగింది. దాసరి మృతదేహాన్ని పలువురు సందర్శించి నివాళులు అర్పించారు. దీంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. దాసరి తనయులు శ్రీనివాసులతోపాటు బలరాంలను పలువురు పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. దాసరి మృతి తీరంలోటని పలువురు వ్యాఖ్యానించారు. ఆదివారం ఉదయం అంతిమ యాత్ర జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలియజేశారు.

# డెంగ్యూ పాజిటివ్ కేసు ప్రబలిన ప్రాంతంలో నివారణ చర్యలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని వేదయపాలెం పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో సప్తగిరి వీధిలో డెంగ్యూ పాజిటివ్ కేస్ ప్రబలిన ప్రాంతంలో శనివారం నివారణ కార్యక్రమాలలో భాగంగా లార్వా సర్వే, పీడీపీ వర్క్ ఇండోర్ స్పేస్ స్ప్రే, ఫీవర్ సర్వే కార్యక్రమాలను పరిశీలించారు. ఇంటి పరిసరాలలో అనవసరపు నీటి నిలువలను లేకుండా చూసుకొని దోమల పెరుగుదల జరగకుండా చూడాలని తెలియజేశారు. రాత్రిపూట నిద్రించేటప్పుడు దోమతెరలు వాడాలని స్తోమత ఉన్నవారు ఇంటిని మస్కిటో స్క్రీనింగ్ చేయించుకొని కీటక జీనిత వ్యాధులకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. పట్టణ పరిధిలో అక్కడక్కడ వైరల్ జ్వరాలు ప్రబలుతున్నాయి. కావున ప్రజలు దోమ కాటుకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ ప్రాంతంలో ఫ్రైడే డ్రైడేని సక్రమంగా నిర్వహించి దోమ లార్వాలను నివారించాలని వెక్టార్ కంట్రోల్ అండ్ హైజిన్ యాప్‌లో సమస్యలను రైజ్ చేసి పారిశుద్ధ్యన్ని మెరుగుపరిచి ప్రజలు సీజనల్ వ్యాధులకు గురికాకుండా జాగ్రత్త వహించాలని సీఓహెచ్‌వి, ఏఎన్‌ఎంలకు ఆశాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పట్టణ ఎస్‌యుఓలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు పాల్గొన్నారు.

# వడ్డీ వ్యాపారంగా విద్య వ్యవస్థ

### జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఆశ్రిత్ రెడ్డి స్పష్టం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో విద్య వ్యవస్థ వడ్డీ వ్యాపరంగా మారిందని జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఆశ్రిత్ రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మన దేశంలో ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కుగా మారిందని చెప్పారు. తల్లితండ్రులు తమ పిల్లలకు మంచి విద్యని అందించడమే లక్ష్యంగా పెట్టుకొని కష్టపడుతూ ఉంటారు. ఎందుకంటే విద్యతోనే పేద మధ్యతరగతి ప్రజల జీవనం మారుతుంది అని ఒక నమ్మకం అన్నారు. ఈ అంశాన్ని కొంతమంది కార్పొరేట్ విద్యాసంస్థలు అది వారి బలహీనతగా పరిగణించి వారి వద్ద అడ్డగోలుగా లక్షలు లక్షలు ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రి కేజీ, కిండర్గార్టెన్, ప్రైమరీ తరగతులకు కూడా లక్షల ఫీజులు వసూలు చేస్తున్నారు, 9,10 తరగతులకు అయితే రెండు లక్షలు దాకా వసూలు చేస్తున్నారు. విధిలేని పరిస్థితులలో తల్లితండ్రులు తమ పిల్లలకు ఎలా అయినా విద్యని అందించాలనే తాపత్రయంతో అప్పుల ఊబిలో చిక్కుకుని మానసిక ఇబ్బందులకు గురిఅవుతున్నారు. ఎడ్యుకేషన్ సొసైటీ యాక్ట్ ప్రకారం విద్యాసంస్థలు సర్వీస్ క్యాటగిరీ కింద నో లాస్ నో గెయిన్‌తో తమ సంస్థలను నడపవలసివుంది. ఈ నిబంధనను మరచి సంస్థలు తమ ఇష్టారాజ్యం గా వ్యవహరిస్తున్నాయి. అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు ఈ అడ్డగోలు అదిక ఫీజుల బారినుండి పేద, మధ్యతరగతి తల్లితండ్రులకు ఉపశమనం కలిగించే విదంగా ఈ అదిక ఫీజులను నియంత్రించే విదంగా జీఓ ఎంఎస్ నంబర్ 53 ఆఫ్ 2020 ద్వారా ఫీజు రెగ్యులటరీ కమిషన్ ను ఏర్పాటు చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఫీ రెగ్యులటరీ కమిషన్ ను పూర్తిగా విస్మరించింది. తల్లితండ్రుల ఆవేదన తమకు ఏమాత్రం పట్టనట్టు వ్యవహరిస్తుంది. ఈ కార్పొరేట్ విద్యాసంస్థలు తల్లితండ్రుల ఆర్థిక బలహీనతను అలుసుగా తీసుకొని కొన్ని ఫైనాన్స్ కంపెనీలతో కుమ్మక్కయ్యి సులభ వాయిదాలలో ఫీజుని చెల్లించవచ్చు అని ఆ వాయిదాల పై 2.5శాతం నుండి 3శాతం వడ్డీని కూడా వసూలు చేసే దిగజారుడు సంస్కృతిని మన ముందుకు తీసుకొస్తున్నాయి.తల్లితండ్రులు ఏమారి సులభ వాయిదాలే కదా కట్టేద్దాం అని పొరపాటున మోసపోతున్నారు. చిన్న చిన్న ఫైనాన్స్ కంపెనీలు వాయిదాలు ఒక రోజు లేట్ అయినందుకు ఎలా వేదిస్తారో మన అందరికి తెలిసిన విషయమే. కట్టని ఎడల ఇంటి దగ్గర గొడవ చేయడం, ఫోన్ కాల్స్ లో బెదిరించడం ఇలా అనేక దుశ్చర్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. ఇది కాల్ మనీ తరహా సంస్కృతికి దారితీయడమే కాకుండా మానసిక వత్తిడులకు దారి తీస్తుందని తెలిపారు. నగరం లో అలాగే రాష్ట్రం లో ఒక ప్రముఖ విద్యాసంస్థ ఈ ఫైనాన్స్ కంపెనీ మోడల్ ను ప్రోత్సహించడం చాలా బాధాకరం. తక్షణమే విద్యాశాఖ మంత్రి అలాగే ఆ సంస్థ యజమానులు కూడా ఈ విధానం గురించి పునరాలోచించాలని కోరుకుంటున్నామని వివరించారు. విద్యార్థులు అలాగే వారి తల్లితండ్రులు కూడా ఈ విష సంస్కృతి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## నక్కల వాగులో పడ్డ ఆటో



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేట గ్రామ సమీపంలో ఉన్న నక్కల వాగు వద్ద శనివారం ఆటో అదుపు తప్పి నీటిలో పడింది. వివరాల్లోకి వెళితే.. జమ్మవరం గ్రామానికి చెందిన సిహెచ్ బాబులు, అనే వ్యక్తి ఆటోలో కూలీలను ఏఎస్ పేటలో విడిచిపెట్టి తిరుగు ప్రయాణంలో జమ్మవరం గ్రామానికి వెళ్తుండగా నక్కల వాగు వద్ద ఆటో అదుపు తప్పి వాగు నీటిలో పడింది. డ్రైవర్ బాబులు ఆటోలోనే ఇరుక్కుపోయాడు. అటుగా వెళుతున్న కొందరు వాహనదారులు ప్రమాదాన్ని గుర్తించి వాగులో దూకి ఆటోలు ఇరుక్కున్న బాబులును పైకి తీసుకువచ్చారు. అనంతరం 108కి ఫోన్ చేసి తద్వారా ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆ సమయంలో ఆటోలో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న స్టేషన్ ఇన్‌చార్జ్, ఏఎస్ఐ భాస్కర్ రెడ్డి, సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి వివరాలు సేకరించారు.

## ఇంటర్ ఫలితాల్లో షేక్ షన్ను విజయభేరి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో జూనియర్ ఇంటర్ నందు బ్రహ్మదేవి గ్రామ పంచాయతీ గిరిజన కాలనీకి చెందిన షేక్ షన్ను అనే విద్యార్థిని తమ సత్తా చాటి అత్యధిక మార్కులు సాధించారు. ఈ విషయాన్ని ఆ విద్యార్థిని శనివారం మేజర్ న్యూస్ కు తెలియజేశారు. 470 మార్కులకు గాను 464 మార్కులు సాధించారు. పేద కుటుంబంలో పుట్టిన విద్యార్థిని చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపారు. దీంతో మంచి ఫలితాలు సాధించారు. మైనారిటీ వర్గంలో పేరు ప్రఖ్యాతలు పొందారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు అభినందించారు.

## 100 శాతం ఫలితాలను సాధించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు





**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన విడవలూరు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం జనరల్, ఒకేషనల్ పబ్లిక్ పరీక్షల యందు అత్యుత్తమ ఫలితాలను సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బీడీ దీన దయాల్ మాట్లాడుతూ.. ఈ విద్యా సంవత్సరం మా కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించడంతోపాటు మంచి మార్కులను కూడా తెచ్చుకోవడం జరిగిందని తెలియజేశారు. జనరల్ ద్వితీయ సంవత్సరం 100శాతం ఫలితాలను, ప్రథమ సంవత్సరం 80 శాతం ఫలితాలను అదేవిధంగా ఒకేషనల్ నందు ద్వితీయ సంవత్సరం 97శాతం ప్రథమ సంవత్సరం 90శాతం ఫలితాలను సాధించడం జరిగిందని తెలిపారు. ద్వితీయ సంవత్సరం జనరల్ నందు కళాశాల ప్రథమం అక్షయ 909 మార్కులను ఒకేషనల్ నందు కీర్తన 940 మార్కులను అదేవిధంగా ప్రథమ సంవత్సరం జనరల్ నందు ప్రథమం తేజ 382 మార్కులు ఒకేషనల్ నందు హజీరా 469 మార్కులను సాధించడం జరిగనదని, తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించినటువంటి విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

### కేజీబీవీలో ఇంటర్ ప్రవేశాలకు

## గడువు పొడిగింపు

### ఈనెల 21 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో (కేజీబీవీ) ఇంటర్ మొదటి, ద్వితీయ, సంవత్సరం, ప్రవేశాలకు దరఖాస్తులు గడువు పొడిగించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బి.శ్రీలక్ష్మమ్మ, తెలిపారు. ఈ సంధర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ.. ఇంటర్ ఫస్ట్ ఇయర్ బైపీసి, గ్రూప్ నందు 40 సీట్లు, ఇంటర్ సెకండియర్ బైపిసి 5 సీట్లు, మాత్రమే మిగిలి ఉన్నాయని ఆమె తెలిపారు. అలాగే ఈనెల ఏప్రిల్ 21వ తేదీ వరకు ఇంటర్ విద్యాభ్యాసం దరఖాస్తులు గడువు పొడిగించినట్లు తెలిపారు. అలాగే ఏపీ కేజీబీవీ. ఏపీసీఎఫ్ఎస్ఎస్ ఇన్ ద్వారా ఆన్‌లైన్‌లో మీ గ్రామ సచివాలయంలో గాని మీసేవ కేంద్రాలలో గాని దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసే సమయంలో విద్యార్థి పేరు, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, వివరాలు,కుల,ఆదాయ సర్టిఫికెట్స్, రేషన్ కార్డు తోపాటు, పాస్ ఫోటో సమర్పించాలని కోరారు. అలాగే 6, నుండి 10, తరగతుల విద్యార్థినీల దరఖాస్తులు స్వీకరణ ముగిసినట్టు ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు.

### మున్సిపల్ జూనియర్ కళాశాల

## విద్యార్థుల అత్యున్నత ప్రతిభ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు 2025 లో మునిసిపల్ జూనియర్ కళాశాల నెల్లూరు విద్యార్థులు ప్రతి సంవత్సరం లాగానే అత్యంత ఉన్నత ప్రతిభను ప్రదర్శించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను సుహార్తి 974 మార్కులు, హేమంత్ 964మార్కులు, షమ్మతమ్మీ 950 మార్కులు సాధించగా, సీనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో రమ్య 978, సౌమ్య 946, కల్పన 933 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ విభాగంలో 470కు గాను అర్షియా 458 మార్కులు, జయాశ్రీ 453 మార్కులు, హసీద్ 450 మార్కులు, ఈశ్వర్ 446 మార్కులు సాధించి కార్పొరేట్ కళాశాలలకు దీటుగా నిలిచారు.కార్పొరేట్ కళాశాలల మాదిరిగా మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కార్పొరేషన్ కమిషనర్ సూర్యతేజ అభినందించారు. రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్. పి.నారాయణ ఆలోచనలతో స్థాపించబడి, ఎటువంటి ఫీజులు లేకుండా ఉచితంగా ఇంటర్మీడియట్ విద్యను అందిస్తున్న మునిసిపల్ జూనియర్ కళాశాలలో తమ పిల్లలను చేర్పించి ఉచితంగా విద్యను అభ్యసించవలసిందిగా తల్లిదండ్రులకు తెలియజేశారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలను సాధించి మునిసిపల్ జూనియర్ కళాశాల అభివృద్ధికి పాటుపడుతున్న లెక్చరర్స్‌ను ఈ సందర్భంగా కమిషనర్ అభినందించారు.

## గరుడవాహనంపై వేణుగోపాలుడు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలోని శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం స్వామి వారికి మోహినీ అవతారంలో పేట ఉత్సవం నిర్వహించారు. రాత్రి స్వామి వారు గరుడ వాహనంపై దర్శనమిచ్చారు. దేవస్థానం అర్చకులచే అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకను తిలకించడానికి భక్తులు విశేషంగా పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. స్వామివారి ఊరేగింపులో మహిళల కోలాట నృత్యాలు చేస్తూ అలరించారు. చైర్మన్ చంద్రమౌళిరెడ్డి, సహాయక కమిషనర్, కార్యనిర్వహణాధికారి జె.శ్రీనివాసరావు సమక్షంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.

## తరగతి గదుల పనుల పరిశీలన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మనబడి-మన భవిష్యత్తు పనులను శనివారం ఎంఈవో షేక్ మస్తాన్ వలి పరిశీలించారు. తరగతి గదుల పనులు త్వరితగతిన పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠశాల తరగతులను నూతనంగా నిర్మించిన భవనాల్లో కొనసాగించాలని సూచించారు. పాఠశాల ఆవరణను సైతం పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. 5వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థ లను గుర్తించి పాఠశాలల్లో చేర్పించేలా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బాలకేశవులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.